'మోడల్'లో ప్రవేశాలకు ఆహ్వానం

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 15: రహీం ఖాన్‌పేట గ్రామంలోని మోడల్‌స్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఆరు, ఏడు, పదో తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మధుకర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 22లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 15: చోరీలు జరుగకుండా సీసీ కెమెరాలను గ్రామాల్లో ఏర్పాటు చేసుకోవాలని వేములవాడ పట్టణ సీఐ కరుణాకర్ సూచించారు. గురువారం ఆయన వేములవాడ మండలం రుద్రవరంలో ఉన్న సీసీ కెమోరాలను పరిశీలించారు. చోరీలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలని, అనుమానితులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. ఇక్కడ ప్రత్యేకాధికారి పవనకుమారి, ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ, నాయకులు గాలిపెల్లి స్వామి, ఊరడి రాంరెడ్డి ఉన్నారు.

బావిలో పడి వృద్ధురాలి మృతి

గంభీరావుపేట, ఫిబ్రవరి 15: గంభీరావుపేట మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన బర్కుటం లక్ష్మి (65) కొద్ది రోజుల క్రితం మతిస్థిమితం కోల్పోయింది. ఈ క్రమంలో గురువారం ముస్తఫానగర్ శివారులోని వ్యవసాయ బావిలో పడి చనిపోయింది. స్థానికులు గమనించి మృతదేహాన్ని బయటికి తీశారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 15: జిల్లా కేంద్రంలోని వెంకంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని కుల్ల అశ్విత (తొమ్మిదో తరగతి) రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు బాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 16 నుంచి 19వరకు సూర్యాపేట జిల్లాలో జరిగే 33వ సబ్ జూనియర్ పోటీల్లో పాల్గొంటుందని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపాలని వ్యాయామ ఉపాధ్యాయుడు బాబు ఆకాంక్షించారు.

రుద్రంగి: దేగావత్‌తండాలో సేవాలాల్‌కు పూజలు చేస్తున్న నాయకులు, గిరిజనులు

గంభీరావుపేట: జగదాంబతండాలో సేవాలాల్ చిత్రపటం పూజలు చేస్తున్న గిరిజనులు

ముస్తాబాద్: జయంతి వేడుకల్లో గిరిజన నాయకులు

బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్

- జిల్లా వ్యాప్తంగా జయంతి వేడుకలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- నివాళులర్పించిన అధికారులు, నాయకులు

వీర్నపల్లి: భోగ్‌బండార్ కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం జిల్లా వ్యాప్తంగా జరుపుకొన్నారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన సేవాలాల్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. బంజారాల అభ్యున్నతికి పరితపించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ సేవలను కొనియాడారు. సేవాలాల్ మహారాజ్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకొని, ఆయన బోధించిన మార్గాలను ఆచరించాలని గ్రామపెద్దలు సూచించారు.

– రుద్రంగి/ఎల్లారెడ్డిపేట/గంభీరావుపేట/సిరిసిల్ల రూరల్/వీర్నపల్లి/ ముస్తాబాద్, ఫిబ్రవరి 15

రుద్రంగి మండల కేంద్రంతోపాటు దేగావత్‌తండా, బడితండా గ్రామాల్లో సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహించారు. జగదాంబదేవి, సేవాలాల్ స్వామివారికి పూజారులు ప్రత్యేక పూజలు చేశారు. దేగావత్‌తండాలో సేవాలాల్ మహారాజ్‌కు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, నాయకులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

- గంభీరావుపేట మండలంలోని గిరిజన తండాల్లో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. వేడుకల్లో మాజీ సర్పంచులు అజ్మీరా బాల్య, తేజావత్ రజిత, లకావత్ మంజుల, ఎంపీటీసీ కవిత, నేతలు భాస్కర్‌నాయక్, వర్జున్‌నాయక్, భరత్, కవిత, భాస్కర్, దేవేందర్, సునీత, రాజు, అనిల్, అంబర్‌సింగ్, ఉన్నారు.
- తంగళ్లపల్లిలోని తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకకు డీవైఎస్‌వో అజ్మీరా రాందాస్‌నాయక్, టీఎస్‌టీటీఎఫ్ స్టేట్ జనరల్ సెక్రటరీ లకావత్ శర్మన్‌నాయక్, పీజీహెచ్‌ఎం గోర్ సిక్వాడి సయోజక్, భూక్యా రాజునాయక్, గోర్‌సేన జిల్లా ప్రెసిడెంట్ భూక్యా రాజు నాయక్, సోషల్ సర్వీస్ జనరల్ సెక్రటరీ రవినాయక్, ఎంపీటీసీ పద్మ హాజర్వై సేవాలాల్ జీవిత చరిత్రను వివరించారు. ఇక్కడ ప్రిన్సిపాల్ రజినీ, వైస్ ప్రిన్సిపాల్ సుధా సింధు ఉన్నారు.
- వీర్నపల్లి మండలం బావుసింగ్‌నాయక్ తండాలో నిర్వహించిన భోగ్‌బండార్ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య హాజర్వై, ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలోనే సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా ప్రభుత్వం నిర్వహించిందని తెలిపారు. వేడుకల్లో జడ్పీటీసీ గుగులోత్ కళావతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, మాజీ సర్పంచులు భార తి, దినకర్, గిరిజన నాయకులు శ్రీరామ్‌నాయక్, తులసీరాం, లింగమూర్తి, రాములు, దర్సింగ్, హరిదాస్, తదితరులు ఉన్నారు.
- ముస్తాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటం వద్ద అధికారులు ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ అధికారులు, నాయకులు ఉన్నారు.
- ఎల్లారెడ్డిపేట మండలంలోని పలు గ్రామాల్లో భోగ్‌బండార్, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో సేవాలాల్ మహారాజ్‌ను దర్శించుకున్నారు.

బంజారా సోదరులు తరలిరావాలి

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం నిర్వహించే సంత్‌సేవాలాల్ జయంతికి బంజారాలు అధిక సంఖ్యలో తరలిరావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూ క్యా దేవీలాల్ కోరారు. గురువారం ఆయన మండల కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అజ్మీరా రాజునాయక్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సేవాలాల్ జయంతి సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేసే పరిస్థితిలేదు

- ఎన్నికల కోడ్ సాకుతో డ్రామాలకు కాంగ్రెస్ పార్టీ కుట్ర
- ప్రజాహిత యాత్రలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్

తంగళ్లపల్లిలో ప్రజాహిత యాత్రలో మాట్లాడుతున్న ఎంపీ సంజయ్‌కుమార్

సిరిసిల్ల రూరల్/వేములవాడ రూరల్, ఫిబ్రవరి 15: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితిలేదని, లోక్‌సభ ఎన్నికల కోడ్ సాకుతో ఆ పార్టీ డ్రామాలకు కుట్ర చేస్తున్నదని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. ఈ మేరకు గురువారం తంగళ్లపల్లిలో చేపట్టిన ప్రజాహిత సంగ్రామ యాత్రలో, వేములవాడ మండలం మారుపాక నందికమాన్ వద్ద మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 70రోజులు కావస్తున్నా.. ఇప్పటి వరకు హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. అయోధ్య రామమందిరాన్ని వ్యతిరేకించినోళ్లు, అయోధ్య అక్షింతలపై రాజకీయం చేసేటోళ్లను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. కృష్ణా జలాలు, కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మరోసారి మోదీని ప్రధానిగా చేద్దామన్నారు. ఇక్కడ బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, నియోజకవర్గ ఇన్‌చార్జి రాణీరుద్రమ, మండలాధ్యక్షుడు శ్రీధర్‌రావు ఉన్నారు.

ప్రెస్ క్లబ్ భవన పనులు ప్రారంభం

తంగళ్లపల్లి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణ పనులను ఎంపీ బండి సంజయ్‌కుమార్ ప్రారంభించారు. రూ.10లక్షల నిధులు కేటాయించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రంగు శ్యాం ఎంపీకి వినతి పత్రం అందించారు. ఇక్కడ సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడిగెల మానస, జడ్పీటీసీ పుర్మాణి మంజుల, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటరమణారెడ్డి, నాయకులు గజభీంకార్ రాజన్న, జాల్గం ప్రవీణ్, బుస్స వేణు, కోడి అంతయ్య, పడిగెల రాజు, పెద్దూరి తిరుపతి, అంకారపు రవీందర్, మాట్ల మధు ఉన్నారు.

'బండి'ది పాదయాత్ర కాదు.. ఓట్ల యాత్ర

- కరీంనగర్ పార్లమెంట్ స్థానం బీఆర్ఎస్‌దే
- తంగళ్లపల్లి మండలాధ్యక్షుడు రాజన్న

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజన్న, నేతలు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 15: పాదయాత్ర పేరుతో ఓట్ల యాత్ర చేస్తున్న బండి సంజయ్‌కుమార్‌కు ఈసారి ఓటమి తప్పదని, రెట్టించిన ఉత్సాహంతో కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీయే దక్కించుకుంటుందని తంగళ్లపల్లి మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ధీమా వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులను తిట్టడమే పనిగా పెట్టుకున్న బండి సంజయ్‌కి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. తమను విమర్శించడం మానుకొని, ఎంపీగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏం పనులు చేశావో చెప్పి ఓట్లు అడగాలని సూచించారు. జాతీయ నాయకుల చెప్పులు మోసే బండి.. కేటీఆర్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కోట్లాది రూపాయలు సంపాదించి, అవినీతి గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కరీంనగర్ ఎంపీగా ఐదేండ్లలో గ్రామాలకు కాదు కదా.. మండల కేంద్రాలకు కూడా రాని ఆయన.. ఎన్నికల వస్తున్నాయనే పాదయాత్ర చేస్తున్నాడన్నారు. ఉపాధిహామీ నిధులు కూడా తానే తీసుకొచ్చినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. పార్లమెంట ఎన్నికల్లో బండికి ఓటమి తప్పదని స్పష్టం చేశారు. సమావేశంలో వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, నాయకులు మాట్ల మధు, కొయ్యడ రమేశ్, చిరంజీవి, దేవేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

గ్రామాభివృద్ధికి పాటుపడాలి

బోయినపల్లి, ఫిబ్రవరి15: గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ పాటుపడాలని ప్రత్యేకాధికారి, ఎంపీడీవో జయశీల పేర్కొన్నారు. పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా గురువారం జీపీ ఆవరణలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, అధికారులు గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలని, ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామంలో దోమల నివారణకు చర్యలు చేపట్టాలని, విద్యుత్ లైట్ల సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవోను ఎంపీటీసీ సంబ బుచ్చమ్మ, మాజీ సర్పంచ్ గుంటి లతాశ్రీ సన్మానించారు. ఇక్కడ కార్యదర్శి రాజ సులోచన, నాయకులు గుంటి శంకర్, సంబ లక్ష్మీరాజం, తదితరులు ఉన్నారు.

'రాళ్లవాగు, సూరమ్మ చెరువు'పై అసెంబ్లీలో విప్ ప్రస్తావన

కథలాపూర్, ఫిబ్రవరి 15: అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా కథలాపూర్ మండలం రాళ్లవాగు, సూరమ్మ చెరువు ప్రాజెక్టు గురించి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రస్తావించారు. నిజామాబాద్ జిల్లా పరిధిలో రాళ్లవాగు, జగిత్యాల జిల్లా పరిధిలో కాలువల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని విప్ కోరారు. ఎల్లంపల్లి ఎత్తిపోతల ద్వారా కలికోట సూరమ్మ ప్రాజెక్టులోకి నీళ్లు వచ్చేలా నిధులు కేటాయించాలని విన్నవించారు. సూరమ్మ చెరువు కుడి, ఎడమ కాలువల నిర్మాణం పూర్తి చేస్తే కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండలాల్లోని 45వేల ఎకరాలకు నీళ్లు అందుతాయని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All
BUILDING FOR SALE
★గోదావరిఖని జిఎం ఆఫీస్ కాలనీ లోని మేయిన్ రోడ్‌కు ఉన్న ఇండిపెండెంట్ డబుల్ బెడ్ రూమ్ గల బిల్డింగ్ అమ్మబడును. మధ్య వర్తులు లేరు. ఇంటి ఓనర్ సెల్ నెంబర్: 7382437207
NTK-317412
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పోలియో చుక్కలు వేయించాలి

కలెక్టరేట్, ఫిబ్రవరి 15: అప్పుడే పుట్టిన పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో ఎస్ రజిత పేర్కొన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మీటింగ్‌హాల్‌లో ఇంటెన్సిఫైడ్ పల్స్‌పోలియో ఇమ్యునైజేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్(ఐపీపీఐ)పై జిల్లాలోని అన్ని పీహెచ్‌సీ వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులకు కోఆర్డినేటర్ కరీంనగర్ డా అతుల్ నిగమె ఒక రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో మాట్లాడుతూ, జిల్లాలో అప్పుడే పుట్టిన పిల్లల నుంచి ఐదేండ్ల లోపు ఉన్న వారికి తప్పకుండా మార్చి 3న పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఆ రోజు వేయించని పిల్లలకు మార్చి 4, 5 తేదీల్లో ఆరోగ్య కార్యకర్తలు, పోలింగ్ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వేస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీరాములు, నయీమజాన్, లింగం, బాలయ్య, మహేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న భక్తులకు అన్నదానం

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 15: సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా రాజన్న సన్నిధికి వచ్చే భక్తుల కోసం సిరిసిల్లకు చెందిన అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఏడు వేల మందికి అన్నదానం చేశారు. డీఎస్పీ నాగేంద్రాచారి, ఆలయ ఈఈ రాజేశ్, డీఈ ద్వారక శేఖర్, ప్రొటోకాల్ పర్యవేక్షకుడు సిరిగిరి శ్రీరాములు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే స్వామివారిని యూనియన్ బ్యాంక్ రాష్ట్ర చీఫ్ జనరల్ మేనేజర్ భాస్కర్‌రావు కటుంబసభ్యులతో దర్శించుకున్నారు.

పరిశోధన పద్ధతులపై అవగాహన

వేములవాడ రూరల్, ఫిబ్రవరి 15: సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపేలా విద్యార్థులకు పరిశోధన పద్ధతులపై అవగాహన కల్పించినట్లు అగ్రహారం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం అగ్రహారం డిగ్రీకళాశాలలో పరిశోధన పద్ధతులు, ప్రాజెక్ట్ రిపోర్ట్‌పై వివరించారు. కామర్స్ విభాగంలో పరిశోధన పద్ధతులు, ప్రాజెక్ట్ రిపోర్ట్ అనే అంశంపై అసోసియేట్ ప్రొఫెసర్ టీ లావణ్య ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఇక్కడ కామర్స్ విభాగాధిపతి డాక్టర్ మల్లారెడ్డి, మధురాజేశ్, శ్రీనివాసులు, వై కరుణ, అంజాద్‌ఆలీ, నారాయణ, నర్సయ్య, మధుబాబు, అర్జున్, దీపిక, ఫకీర్ ఉన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

రుద్రంగి, ఫిబ్రవరి 15: గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జడ్పీటీసీ గట్ల మీనయ్య కోరారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో కార్యదర్శి రాందాస్ ఆధ్వర్యంలో గురువారం గ్రామ సభ నిర్వహించగా, జడ్పీటీసీ, నాయకులు హాజరయ్యారు. పారిశుధ్య సమస్యలు, తాగునీటితో ఇబ్బందులు, రోడ్డు సమస్యలపై చర్చించారు. ఇక్కడ నాయకులు గుగ్గిళ్ల వెంకటేశం, వైద్యాధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

గంభీరావుపేట, ఫిబ్రవరి 15: ప్రతి ఒక్కరూ ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ వంగ కరుణ పేర్కొన్నారు. కొత్తపల్లి గ్రామ పంచాయతీలో గురువారం ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఎంపీపీ హాజరయ్యారు. సమష్టి కృషితో కొత్తపల్లి గ్రామాన్ని స్వచ్ఛతలో ఆదర్శంగా నిలుపాలని కోరారు. ఇక్కడ మండల పంచాయతీ అధికారి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్

ముస్తాబాద్, ఫిబ్రవరి 15: ముస్తాబాద్ తహసీల్దార్ సురేశ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన గణేశ్ వేములవాడ డీవోగా బదిలీ కాగా, వేములవాడ డీవోగా పని చేసిన సురేశ్‌ను ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్‌కు చిప్పలపల్లి మాజీ సర్పంచ్ గాడిచెర్ల దేవయ్య, నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

రాజన్న బ్రేక్ దర్శనం వైపు అడుగులు

- అవగాహనకు ముగ్గురు అధికారులతో కమిటీ
- 17న యాదాద్రిని సందర్శించనున్న బృందం

వేములవాడ, ఫిబ్రవరి 15: వేములవాడ రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు బ్రేక్ దర్శనం కల్పించేలా అడుగులు పడుతున్నాయి. స్వామివారి సన్నిధికి భక్తులు భారీగా తరలివస్తున్న క్రమంలో వీఐపీలు కూడా వస్తున్నారు. ఈ క్రమంలో సామాన్య భక్తులకు ఇబ్బందులు కలుగకుండా బ్రేక్ దర్శనం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ నెల 6న నిర్వహించిన మహా శివరాత్రి జాతర సమన్వయ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బ్రేక్ దర్శనం కోసం సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఇక యాదాద్రి ఆలయంలో ఇప్పటికే బ్రేక్ దర్శనాన్ని అమలు చేస్తున్నారు. ఈ రాజన్న ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ప్రొటోకాల్ పర్యవేక్షకుడు శ్రీరాములు, ఇంజినీరింగ్ విభాగం ఏఈ నాగరాజు, అధికారుల బృందం శనివారం యాదాద్రి ఆలయాన్ని సందర్శించనున్నారు. అక్కడ బ్రేక్ దర్శనానికి ఇస్తున్న సమయం, భక్తుల తాకిడి అంశాలను అధ్యయనం చేయనున్నారు.

మహా శివరాత్రి జాతర నాటికి ..

రాజన్న సన్నిధిలో మార్చి 7, 8, 9 తేదీల్లో మహా శివరాత్రి జరుగనుండగా, జాతరకు వచ్చే భక్తులు, వీఐపీలకు బ్రేక్ దర్శనం కల్పించే విధంగా ఇంజినీరింగ్ అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. క్యూలైన్ సంబంధిత పనులను ఇప్పటికే ప్రారంభించగా, మహా శివరాత్రి జాతర నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానున్నారు. ఇక అధికారుల బృందం పర్యవేక్షించిన అనంతరం పనులను మరింత వేగం చేయనున్నట్లు ఇంజినీరింగ్ విభాగం ఈఈ రాజేశ్ తెలిపారు.

'మత్తు'కు దూరంగా ఉండాలి: ఎస్పీ

గంభీరావుపేట: విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్పీ అఖిల్ మహాజన్

గంభీరావుపేట, ఫిబ్రవరి 15: మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ అఖిల్‌మహాజన్ సూచించారు. షీ టీమ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని కేజీ టూ పీజీ విద్యాలయంలో ఆయా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎస్పీ హాజరై, మాట్లాడారు. విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైతే వెంటనే తల్లిదండ్రులకు లేదా షీ టీమ్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై, బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా మోసపోతే 1930నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు అందించాలన్నారు. ఇక్కడ డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రామ్మోహన్, షీటీం ఏఎస్ఐ ప్రమీల, ఉన్నారు.

ప్రథమ చికిత్సే కీలకం

తెలంగాణ చౌక్, ఫిబ్రవరి 15: ప్రమాదాలు జరిగిన సమయంలో వ్యక్తుల ప్రాణాలు కాపాడడంలో సీపీఆర్, ప్రథమ చికిత్సే కీలకమని ఎస్పీ అఖిల్‌మహాజన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్‌హాల్‌లో జిల్లాలోని పోలీస్ సిబ్బందికి సీపీఆర్, ప్రథమ చికిత్సపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సౌకర్యాలు లేక, సాయం చేసేవారు లేకపోవడంతో రోడ్డుపై గుండెపోటు కారణంగా చాలా మంది చనిపోతున్నారని, ఇలాంటి సమయాల్లో శిక్షణ పొందిన పోలీస్ అధికారులు ప్రజల ప్రాణాలు కాపాడాలని సూచించారు. మెడిలైఫ్, రేనె దవాఖాన ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. సీపీఆర్, ప్రథమ చికిత్స గురించి తెలుసుకుంటే విధి నిర్వహణలో భాగంగా సామన్యులకు మెడికల్ ఎమర్జెన్సీ సంభవించినప్పుడు సాధ్యమైనంత వరకు వారి ప్రాణాలు కాపాడే అవకాశాలు ఉంటాయన్నారు. ఇక్కడ ఏఎస్పీ చందయ్య, డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, వైద్యులు కుమారస్వామి, దీక్షిత్, వంశీ ఉన్నారు.

అటవీ జంతువులను వేటాడితే పీడీయాక్ట్ నమోదు

అటవీ జంతువులను వేటాడటానికి విద్యుత్ తీగలను అమర్చినట్లు తమ దృష్టికి వస్తే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. గత వారంలో జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలను గురువారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామానికి చెందిన దొంతరవేని విజయ్, కుర్ర భాస్కర్ సమీప చెక్‌డ్యామ్‌లో విద్యుత్ తీగలతో చేపలు పట్టడంతో ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గుగులోత్ తిరుపతి అదే గ్రామానికి చెందిన గుగులోత్ హరిసింగ్ పంటచేను వద్ద అడవి పందులకు వేట కోసం కరెంట్ వైరు ఏర్పాటు చేయగా, గేదే మృతిచెందడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కోనరావుపేట మండలం మరిమడ్లలో శ్రీనివాస్ గేదె శివారులోని పంట పొలంవద్ద పశుగ్రాసం మేస్తుండగా, నాటుబాంబు పేలి గాయపడడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశామన్నారు.

గంభీరావుపేట పీఎస్ తనిఖీ

గంభీరావుపేట, ఫిబ్రవరి 15: గంభీరావుపేట పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ అఖిల్ మహాజన్ తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ, ఆవరణలో పరిశుభ్రత, సీసీ కెమరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. నేరాల ఛేదనలో కీలక పాత్ర పోషిస్తూ, అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు నిరంతరం తనిఖీలు చేయాలని ఎస్పీ సూచించారు. ఆయన వెంట డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రామ్మోహన్ ఉన్నారు.

జిల్లా అధ్యక్షుడు సురేశ్‌నాయక్‌ను సన్మానిస్తున్న నాయకులు

బంజారా సేవా సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 15: బంజారా సేవా సంఘం